# ఓ ప్రేమ కథ

యస్సార్ తురగా

కారు ట్రబులివ్వడం చేత, ఆ రోజు బ్యాంకుకు చేరుకొనేసరికి సరిగా పదిన్నరయింది — లైం. అప్పటికే నాచేంబరులో నా కోసం ఎదురు చూస్తూ నా టేబులు ముందు కూచొని వుందొక యువతి. నన్ను చూడగానే వినయంగా లేచి నిలబడింది. ఎవరో కస్టమర్ అనుకొని — సీట్లో సెటిలయిన తర్వాత తలెత్తి చూశాను, ఇంకా ఆమె నిలబడే వుంది.

"ప్లీజ్ టేక్ యువర్ సీట్!" అన్నాను ఆదరంగా చిరునవ్వుతో.

"థాంక్స్!" చెప్పి మెల్లగా మర్యాదగా కూచుంది.

"మీకు నేనేమైనా సేవ చేయగలనా?" అడిగాను ఇంగ్లీషులో ఓరగా చూస్తూ.

నా ముందు కొన్ని కాయితాలు పెట్టి తలవంచుకుంది. అవి మా హెడ్డాఫీసువారిచ్చిన పోస్టింగ్ ఆర్డర్స్. నేను వేసుకున్న నల్ల కళ్ళద్దాల్లోంచి, పరిశీలనగా పరికించాను — ఆమె నా కళ్ళకు ఏ కోణంలోంచి చూసిన అందగత్తెగానే కనిపించింది. ఆమె వంచిన తల పైకెత్తలేదు — అసలు నా వంక చూడనే లేదు.

"ప్రేమావతిగారు మీరేం ఛదువుకున్నారు?" అడిగాను ఆమె పేరు అప్లికేషన్లో చూసి. ఆమెను మాట్లాడించాలని.

"అందులోనే ఉంది!" అంది నసుగుతూ.

ఆమె సమాధానం నాకు రుచించలేదు — వ్యంగ్యంగా గోచరించింది.

"అవునవును!" అంటూ కాయితాల్ని తిరగేశాను.

"బి.కాం, హైయ్యర్ ఫస్టుక్లాసులో పాసైయ్యారు గదా, పి.ఓ పోస్టుకు ట్రై చేయలేకపోయారా?" అన్నాను మళ్లీ నేనే చొరవ తీసుకొని — చనువుగా.

ప్రేమ ముభావంగా, మూగపోయిన వీణలాగుంది.

ఆమె పరివర్తనలేని ప్రవర్తన నన్ను పరిహసించినట్టనిపించింది. నా ఆత్మాభిమానం గాయపడింది. ఆమెను ఎలాగైనా లొంగదీసి, గుణపాఠం గట్టిగా చెప్పాలనుకున్నాను. గట్టిగా కాలింగ్ బెల్ నొక్కాను. ప్యూను వచ్చి నమస్కారం పెట్టి నమ్రతగా నిలిచాడు.

"ఈమెను వసుంధరగారి దగ్గరకు తీసికెళ్ళు!" అని చెప్పి —

"ఇహ మీరెళ్ళవచ్చు!" అన్నాను ప్రేమనుద్దేశించి.

"థాంక్స్!" చెప్పి ప్యూను వెంట వెళ్ళింది ప్రేమ.

ఆమె మొహంలో మెదిలే భావాల్ని చదవాలని ప్రయత్నించాను — ఆమె మొహం తెల్లకాయితం లాగుంది. నా కళ్ళల్లోకి చూడకపోయినా — కనీసం నా మొహం చూద్దామనే ఆలోచన కూడా ఆమెకు కలగలేదు — కంట్రీగర్ల్. నేను వెంటనే వసుంధరను ఇంటర్‌కంలో పిలిచి, ఆమెకు లెడ్జర్ వర్క్ ఇమ్మని చెప్పాను. బ్రాంచ్ మేనేజర్ హోదాలో.

> ప్రేమను వసుంధరను పంపించివేశాను. ప్రేమ పర్సనల్ ఫైల్ నుండి,ఆమె తండ్రి పేరు, వృత్తి, చిరునామా నోట్ చేసుకున్నాను. ఆమె తండ్రి మామూలు హైస్కూల్ టీచర్. ఏంచూసుకొనిగర్వపడుతుందో నాకుఅర్థం కాలేదు.

ప్రేమ అందగత్తే కావచ్చు — అయినంతమాత్రాన యింత అహం, నిర్లక్ష్యమా? అయినా తను ఎవరికంటే అందగత్తె? కామాక్షి, జయ, సోనీ, రాణీ, వాణీలతో పోల్చినప్పుడు ఈమె అందం ఏ పాటిది?

కామాక్షి మొదటిరోజు యిదే విధంగా పోస్టింగు కోసం నా దగ్గర కొచ్చింది. చిలిపితనం మించిన చలాకీతనం, చక్కలిగింతలు పెట్టే చక్కదనం, తూపుల్లాంటి చూపులు, ఆమె తలపులే గిలిగింతలు, ఆమె తోటి అనుభవం అనుభూతి అంతా పులకింతలు. ఆ జ్ఞాపకాలే...

"మీరేం చదువుకున్నారు?" అడిగాను కామాక్షిని యధాలాపంగా.

"యం.కాం.!" అంది చూపులతో.

"మీరు పి.ఓ పోస్టు కోసం ఎందుకు ప్రయత్నించకూడదు?"

"మీరు హెల్పు చేస్తానంటే తప్పకుండా ప్రయత్నిస్తాను!" అంటూ కిలకిలా నవ్వేసింది కామాక్షి — సెక్సీ గర్ల్.

ఆమె వగలు వయ్యారం నన్ను రెచ్చగొట్టాయి. వెంటనే ఆర్డర్సు యిచ్చి పంపించివేసి "హమ్మయ్య!" అనుకొన్నాను.

ఆలోచనల్లోంచి తేరుకొనేసరికి నా టేబుల్ మీద ఫైళ్ళు, కాయితాలు నా కోసం ఎదురు చూస్తున్నాయి. పనిలో తలదూర్చాను. కాఫీ, సాయంత్రం ఐదుగంటలకు గానీ తెములలేదు.

మర్నాడు ఉదయం టేబుల్ వర్కు అంతగా లేదు — ఉన్న వర్కంతా పూర్తి చేసి రిలాక్స్‌డు మూడ్‌లో వున్నాను. ప్రేమ నా మదిలో మెదిలింది. గర్వం సమ్మిళితమైన ఆమె మొహం నా ముందు నిలిచింది. నాలో కలిగిన మానసిక సంఘర్షణ ఆమెను చూడాలనే వాంఛకు దారి తీసి — రౌండ్సుకు వెళ్ళినట్టు వెళ్ళాను.

"గుడ్ మార్నింగ్ సర్!" అంది వసుంధర చిరునవ్వులు చిందిస్తూ.

నేమా చిరునవ్వుతోనే రిసీవ్ చేసుకొని — వెళ్ళి ఆమె సీటు ముందు నిలబడ్డాను. నా కళ్ళు ప్రేమ కోసం వెదుకుతున్నాయి. ఆమె వసుంధరకు ఎడమపక్కన కూచొని వుంది. పనిలో మునిగిపోయి వుంది. అక్కడున్న వారంతా నా ఉనికిని గమనించి గౌరవంగా నాకు విష్ చేశారు. కానీ ప్రేమ మాత్రం తనకేం పట్టనట్టు సీరియస్‌గా పని చేసుకుంటూ వుంది. నా హృదయం కలుక్కుమంది. ఇంత నటనా, నిర్లక్ష్యమా? ఇహ అక్కడ క్షణం కూడా ఉండబుద్ధి కాలేదు. వసుంధరకు చెప్పి నా చేంబర్‌కు చేరుకున్నాను.

ఈ బ్యాంకులో నేను అభిమానించే కొద్దిమంది వ్యక్తులలో వసుంధర ఒకరు. నలభై రెండేళ్ళ జీవితానుభవం, ఇరవైయేండ్ల ఉద్యోగానుభవం, ఆమె కుశాగ్రబుద్ధిని మరీ పదును పెట్టాయి. అందుకే చాలా విషయాల్లో ఆమెను సంప్రదిస్తూ ఉంటాను.

నా స్వానుభవంతో తెలుసుకున్న విషయమేమిటంటే — నాకు తారసపడిన ప్రతి యువతి, చూపుల తూపుల్ని నా మీదకు సంధించకుండా తన దారిన తాను పోయిన

సందర్భాలే లేవని. అలాగని వాళ్ళ తలపుల్లో చెడుతనమో, చిలిపితనమో ఉందనుకోవడం లేదు. కానీ, వాళ్ళను ఆకట్టుకొని "ఆకర్షించేదేదో నాలో ఉందని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. నేను మాత్రం నా హద్దుల్ని ఎన్నడూ విస్మరించలేదు.

ఒకసారి యేమైందంటే నేను ఐ.ఎ.యస్ ఫైనల్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతూ వున్నాను. నా గదిలో ఏకాంతంగా ఏకాగ్రతగా చదువుకుంటున్నాను. తలుపు నెట్టిన చప్పుడైతే తలెత్తి చూశాను. నా కళ్ళు జిగేలుమన్నాయి. మా అత్తకూతురు జయ మెరిసిపోతూ వుంది.

"కూచో జయా!" అన్నాను తేరుకొని ముందున్న కుర్చీ చూపుతూ.

"ఏమిటి ప్రసాద్ చాలా సీరియస్‌గా చదువుతున్నావ్. ఏదైనా లవ్‌స్టోరీయా?" అంది జయ ముసిముసిగా నవ్వుతూ.

"అబ్బే! ఏదో జనరల్ నాలెడ్జి బుక్ చదువుతున్నాను!" అంటూ ఆ బుక్‌ని ఆమె ముందుంచాను ఆమెకు నమ్మకం కలిగించాలని.

"బోర్!" అంటూ మళ్ళీ నా ముందుకు నెట్టింది జయ.

"ఒక్కగాని ఒక్క కొడుకువి, బోలెడంత ఆస్తికి వారసుడివి, ఆడపిల్లల కలలపంటవి, మనసుల్ని దోచుకొనే మంత్రగాడివి, నాకంటే చిన్నవాడివై నా చేతుల్లోంచి తప్పించుకున్నావు లేక..పో..తే!" అంటూ అనూయగా ఆవేశంగా, ఏదో పూనకం వచ్చినట్టు నా జుట్టు పట్టుకుని ఊపేసింది — నాటీ గర్ల్ జయ.

ఇంతలో మా నౌకరు రావడం — నేను తప్పించుకోవడం జరిగింది. ఇలా నేను ఒంటరిగా దొరికినప్పుడల్లా — ఏదో ఒక వంక పెట్టుకొని నా మీద దాడి చేయడం — సమయానికి ఎవరో ఒకరు రావడం — నేను తప్పించుకోవడం పరిపాటి.

నేను ప్రొబేషనర్ ట్రైనింగ్లో బొంబేలో ఉన్నప్పుడేమైందంటే — నాతోపాటు మిస్ సోనీ అనే పంజాబి పూబోణి, అపురూప సుందరి, ఒక ప్రముఖ హిందీతార సోదరి, కూడా నాతో పాటు ట్రైనింగ్‌లో



ఉండేది. ఉద్యోగరీత్యా మేము తరుచు కలుసుకోవడం మా పబ్లిక్కులు డిస్కస్ చేసుకోవడం జరుగుతూ వుండేది. సోనీ నాతో కబుర్లల్లో దిగాలని చాలా ఉత్సాహం చూపేది. నన్ను "ఆంధ్రా బాబూ!" అని ముద్దు ముద్దుగా పిలిచేది. ఏ మాత్రం అవకాశం దొరికినా ఆకలి చూపులతో నన్ను తినేసేది. అందుకే ఆమెను తప్పించుకొని తిరిగేవాడ్ని.

మా ట్రైనింగ్ సెంటర్ పన్నెండవ ఫ్లోర్‌లో వుంది — లిఫ్టే మాకు శరణ్యం. ఆ రోజు నేనొక్కడినే లిఫ్టులో వున్నాను. ఇంతలో సోనీ మెరుపులా నా మీద పడబోయి నిలువరించుకొంది. సభ్యతగా సున్నితంగా నవ్వి లిఫ్టు స్టార్టు చేశాను. ఎనిమిదవ ఫ్లోర్ వచ్చేసరికి నా కర్మకాలి కరెంటు పోయి లిఫ్టు ఆగిపోయింది. చీకటి చిలిపిగా చిందులేసింది. సోనీ ముద్దుల బాంబులతో నా బుగ్గల మీదకు దాడి చేసింది. ఊపిరాడకుండా నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. మళ్ళీ కరెంటు రావడం లిఫ్టు కదలడం జరిగింది. "సారీ స్వీటీ!" అని నా బుగ్గల మీదున్న లిప్‌స్టిక్ పెదాల ముద్రలన్నీ చేతిగుడ్డతో తుడిచేసి లిఫ్టు ఆగగానే తుర్రుమంది డాషింగ్ గర్ల్ మిస్ సోనీ.

గత స్మృతుల్ని కట్టిపెట్టి — ఫైలు విప్పాను. టైం పన్నెండున్నరయింది. బ్యాంకు హడావుడిగా వుంది. ప్యూను తెచ్చిన టీని పుచ్చుకొని పని ప్రారంభించాను. సాయంత్రం అటు వెళ్ళాను గానీ, ప్రేమను చూడలేదు, అంటే ఆమె చేసిన అమర్యాద అవమానం మరిచానని గాదు.

మర్నాడు వసుంధర నా చేంబర్ కొచ్చింది.

"మీ కొత్త అసిస్టెంటు ఎలా పనిచేస్తూ వుంది?" అడిగాను మాటల సందర్భంలో.

"ఎవరూ ప్రేమా?"

"ఆ!"

"ఆమె మన బ్యాంకుకు ఒక ఎస్సెట్;! గుడ్ గర్ల్!" అంది వసుంధర ప్రశంసిస్తూ. నాకు ఒళ్ళు మండింది.

ప్రేమ పోస్టింగు చేసిన లెడ్జర్ని, ఆమెను తీసుకొని రమ్మని ప్యూన్ని, పంపించాను. ఐదు నిముషాల్లో ప్రేమ వచ్చి బొమ్మలా నిలబడింది. కనీసం విష్‌గూడా చేయలేదు ఎంత గర్వం?

"ప్లీజ్ టేక్ యువర్ సీట్!" అన్నాను సంస్కారంగా.

"థాంక్స్!" చెప్పిమెల్లిగా కూచుంది.

ప్యూన్ కాఫీ సర్వ్ చేయబోయాడు.

"కాఫీ నాకొద్దండి!" అంది ప్రేమ వారిస్తూ.

"పోనీ పాలు తీసుకుంటారా?" అన్నాను కాస్త వ్యంగ్యంగా.

"వద్దు ప్లీజ్!" అంది ప్రేమ తన ధోరణిలో.

నేనూ వసుంధర మాత్రమే కాఫీ పుచ్చుకున్నాం.

ప్రేమ చేసిన లెడ్జర్ పోస్టింగ్ చూశాను. చాలా నీట్‌గా పర్ఫెక్ట్‌గా వుంది. పని బాగుంది — ప్రవర్తనే బాగోలేదు!" అని మనసులో గొణుక్కున్నాను.

ప్రేమను వసుంధరను పంపించివేశాను.

ప్రేమ పర్సనల్ ఫైలు నుండి, ఆమె తండ్రి పేరున్నత్రి, చిరునామా నోట్ చేసుకున్నాను. ఆమె తండ్రి మామూలు హైస్కూల్ టీచర్. మరి ఈమె ఏం చూసుకొని గర్వపడుతుందో నాకు అర్థం కాలేదు. అసలు కథాకమామీషు కనుక్కోవాలనే ఆరాటం నన్ను ఊపివేసింది.

ఆమె నాపట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరి నన్ను మానసికంగా శారీరకంగా క్రుంగదీశాయి. నా మానసిక బాధ, నేను పొందుతున్న అవమానం ఎవరితో చెప్పుకోగలను? నా నమ్మకానికి నీళ్ళొదిలి, ఓటమిని అంగీకరిద్దామంటే — నాలో పాతుకొనిపోయిన ఆత్మాభిమానం ఎదురు తిరిగింది. ఒక మామూలు అందగత్తె — అందులో నా కింద పని చేసే ఒక చిన్న ఉద్యోగికి లొంగిపోవడమా?

నాలో చోటు చేసుకున్న మార్పులను వసుంధర పసికట్టింది కాబోలు, ఒక రోజు పని కట్టుకొని వచ్చి—

"సార్!! మీ ఆరోగ్యం బాగోలేదా?" అడిగింది సందేహిస్తూ.

నవ్వి — "అబ్బే బాగానే వుందండి!" అన్నాను.



## లో బడ్జెట్

షూటింగ్ జరుగుతోంది.

"ఇదేంటండీ. నా చేతికి పుల్లిపాయ, కత్తిపీట యిచ్చారు" అడిగింది హీరోయిన్.

"ఇప్పుడు తీసేది ఏడుపు సీన్. మనది లో బడ్జెట్ చిత్రం కదమ్మా అందుకనే ఈ ఏర్పాటు" చెప్పాడు డైరక్టర్.

—కృష్ణ ఎ.యం. (బెంగుళూరు)

"లేదు సార్. మీ ఆరోగ్యంలోని మార్పు నాకు కొట్టొచ్చినట్టు కనిపిస్తూంది, దయ చేసి ఒకసారి చెకప్ చేసుకోండి!" అంది వేడుకోలుగా.

"థాంక్స్!" అన్నాను ముసిముసిగా నవ్వుతూ. ఈ విషయాన్నే ప్రేమ ప్రస్తావించి వుంటే ఎంత సంతోషించేవాడ్నో.

ఆ రోజు సాయంత్రం అలా బ్యాంక్‌లో రౌండ్స్‌లో ఉన్నప్పుడు ప్రేమ నాకు ఎదురుపడింది. కానీ నా వైపు కన్నెత్తికూడా చూడలేదు.

"ఈ ప్రేమ బుద్ధావతారమా లేక జడ పదార్థమా అనే సంశయం కలిగింది. ఒక రోజు ఉదయం బ్యాంకుకు మామూలుగా వస్తున్నాను. ప్రేమ బస్‌స్టాప్‌లో బస్ కోసం వెయిట్ చేస్తూ వుంది. నా కారు ఆమె దగ్గర ఆపి డోర్ ఓపెన్ చేసి — "కమిన్ ప్లీజ్!" అన్నాను మర్యాదగా.

"థాంక్స్! మీకెందుకు లెండి శ్రమ. బస్సువచ్చే టైం అయింది!" అంది నా ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ.


అక్కడున్న ప్రయాణికులంతా నా మొహంకేసి చూసి నవ్వుకోవడం కనిపించి — తల కొట్టేసినట్టు ఫీలయ్యాను.

గతంలో ఒకసారి అదే బస్‌స్టాప్ వద్ద బస్ రాకకోసం ఎదురుచూస్తూ వుంది మిస్ రాణి. నా కార్ని చూడగానే చేయితో ఆపి "లిఫ్టు ప్లీజ్!" అంది సుతారంగా. రాణి మా బ్యాంకులోనే పని చేసేది.

"విత్‌ప్లెజర్!" అన్నాను డోర్ తీసి స్వాగతం చెప్తూ.

రాణి ఎంతో మురిసిపోయి — ముచ్చటగా నా ప్రక్కన కూచుంది. మలుపు మలుపుకు అష్టవంకర్లు తిరిగేది — నేను బ్రేక్ వేసినప్పుడల్లా ఎగిరి నా మీద వాలి నా హృదయానికి బ్రేకు వేసేది. ఒక్కొక్కసారి కౌగలించుకోబోయినంత పని చేసి నవ్వుల జల్లులు

## కార్టూన్ కథల పోటీలో మొదటి బహుమతి పొందిన కె. రవికుమార్ (టాప్స్) స్వపరిచయం.



టాప్స్ కలం పేరు. చదువు సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లమా. మిస్టర్ స్వప్నకుమార్ ఎస్.ఐ వాళ్లోని నా నేస్తం. నీవు కార్టూన్‌లు వేయాల్సిందేనని పట్టుబట్టి వేయించిన నేస్తం ఐజాక్‌కు, నా పిచ్చి సందేహాలకు ఓపిగ్గా సమాధానాలూ, సలహాలూ ఇచ్చిన గురువు శ్రీ బి.ఎస్. రాజుగార్కి, నా మొదటి ప్రయత్నానికే బహుమతినిచ్చి ప్రోత్సహించిన మీకు కృతజ్ఞతలు.

— టాప్స్

రవికుమార్.కె, తాడూరు

నాగర్ కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లా.

కురిపించేది. ప్రెటీ గర్ల్! అప్పటి నుండి అవకాశం దొరికినప్పుడల్లా నా చేంబర్ కొచ్చి — కబుర్లలో దింపి కవ్వించేది. ఎర్రని మెరిసే అధరాలు. ఏపిల్స్ లాంటి చెక్కిళ్ళు. నవ్వితే గుంటలు పడే బుగ్గలు, సూదంటురాయి లాంటి నేత్రద్వయం, వెన్నెలలు కురిసే ఆమె వదనం. ఆమె ఆకర్షణ నుండి తప్పుకొని నా వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఎంత తంటాలు పడ్డానో — ఆమె నిజంగా అందాలరాణి.

బ్యాంకుకు వచ్చి నా సీట్లో కూర్చున్నానన్న మాటే గానీ నా మనసు నాలో లేదు. నిర్మలమైన కొలనులో పెద్దరాయి వేసినట్టుంది. నా మనసంతా వికలంగా వుంది. అసలు ఈ ప్రేమ ఎవరు? నేనెందుకు లిఫ్టు ఆఫర్ చెయ్యాలి? నా స్టేటస్ ఏమిటి? ఆమె స్టేటస్ ఏమిటి? పోనీ తన బంధువా? నేనేమైనా ఆమెను ప్రేమించానా? కామించానా? ఏమి నా బలహీనత? నా హృదయం బరువెక్కింది, కళ్ల చెమ్మగిల్లాయి. ఆరాటం ఆవేదన నా గుండెల మీదెక్కి స్వారీ చేశాయి. ఇహ ఆలోచించలేక వెంటనే వసుంధర సీటు దగ్గర కెళ్ళాను. ప్రేమను చూడకూడదని నేననుకున్నా — నాకళ్ళు ప్రేమను వెదుక్కుంటూ పోయాయి.

ఆమె పనిలో ఉంది— నన్నూ నా ఉనికిని గమనించనే లేదు.

"వాణీగారు మీ గురించి ఏమనేవారో గుర్తుందా?" అంది వసుంధర చిన్నగా, చిరుదరహాసంతో.

"ఏమనేది?" ఆమె వైపు కుతూహలంగా చూసి అడిగాను.

వాణీ మా జనరల్ మేనేజర్‌గారి ముద్దుల కూతురు. ఆమె కొంతకాలం మా బ్యాంకులో పి.ఓ గా పనిచేసింది.

"ప్రసాద్‌గారు దగ్గరుంటే — గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలే కాదు ఒక జీవితం యిట్టే గడిచిపోతుంది — ప్రసాద్‌గారికి కాబోయే భార్య ఎంత అదృష్టవంతురాలో అనేది" అంది వసుంధర గతాన్ని జ్ఞాపకం చేస్తూ.


అంటే ఆమె నా గతాన్ని వర్తమానంతో పోల్చి బాధపడుతూ వుందని గ్రహించాను. వాణి పేరు వినగానే నాలో కొంత ఉత్సాహం కలిగింది. వాణి అందరిలాంటి యువతి కానేరదు. ఒక కంప్యూటర్, మేథాసంపత్తి ప్రజ్ఞాపాటవాలు ఆమె సొత్తు. ఆమె ఐ.ఎ.యస్ పాసయి ప్రస్తుతం ట్రైనింగ్‌లో వుంది. నేనూ ఐ.ఎ.యస్ పరీక్షకు కూచున్నాను, అంటే అది కేవలం ఆమె ప్రోత్సాహం ప్రోద్బలమే కారణం. నేనంటే ఆమెకు వల్లమాలిన ఆదరాభిమానాలు. నన్ను ఒక క్షణం కూడా వదలివుండేది కాదు.

"వాణీని ఎవడు చేసుకుంటాడో గానీ, ఆ స్పీడుకు చస్తాడు!"

"ఒకరోజు ప్రసాద్‌ని కిడ్నాప్ చేసి రేప్ చేస్తుందిరా!" అని నా స్నేహితుల్లు సన్నిహితులు నేను వినేటట్టుగానే వేళాకోళం చేసేవారు. నేను వాణి పెళ్ళి చేసుకుంటాననే పుకార్లు కూడా లేవదీశారు. వాణి మా బ్యాంకు వదిలిపెట్టేవరకు ఇద్దరం ఒకే కార్లో వచ్చేవాళ్ళం. నేను రెండెడ్ల బండిలా కారు నడుపుతానని, రాకెట్లా తానే నడిపేది, నానా తిప్పలు పెట్టి కిలకిలా నవ్వేది.

మా బ్యాంకు వదిలి ఐ.ఏ.యస్ ట్రైనింగ్‌కు వెళ్ళే రోజు వీడ్కోలు విందిచ్చాం. మా బాసయిన జోనల్ మేనేజర్ పక్కసీటు అరేంజ్ చేస్తే — వచ్చి నా పక్క కూచుంది. నలుగురిలో నా వ్యక్తిగత విలువ యినుమడించినట్టు అందరూ గుర్తించినట్టు నేను ఫీలయ్యాను. కారణం వాణీ మా జనరల్ మేనేజర్ కూతురు, కాబోయే ఒక ఐ.ఏ.యస్ ఆఫీసర్. ఆమె ఈ ఊరు విడిచి వెళ్ళేటప్పుడు ఐ.ఏ.యస్ పరీక్షలకు పనికి వచ్చే పుస్తకాల్ని ప్రజంటు చేసింది. అందులో — ఐ లవ్ యూ, విష్ యూ ఆల్ సక్సెస్ అని చిన్న కాయితం మీద రాసిపెట్టింది. డ్రీమ్ గర్ల్ వాణి.

వసుంధర తెప్పించిన కాఫీ తాగి — నా సీటు కొచ్చే ముందు ప్రేమ సీటుకేసి చూశాను — ఆమె పనిలో మునిగివుంది.



## లేదు

"ఏంటయ్యా. ఎంత గట్టిగా పిలిచావా పలకవు. చెముడుందా ఏం?" అవి అడిగాడు కండక్టరు సీట్లో కూర్చున్న చిదావందాన్ని "అబ్బే లేదండి. పక్కాయన దగ్గరుండేమో కనుక్కోండి" నవ్వుతూ చెప్పాడు చిదావందం.


—యస్. ఉమామహేశ్వరరావు
(గెడ్డలుప్పి)

అనారోగ్యం, మానసిక వేదన వలన రెండు రోజులు వరసగా బ్యాంకుకు రాలేకపోయాను. ప్రేమను ఏ విధంగా కూడా కదిలించలేకపోయాను — ఆమె ఒక రాయి. కసాయి. ఆ బ్యాంకు హెడ్డునై వుండి. కావాలంటే ఆమెను వేరే దగ్గరకు ట్రాన్స్‌ఫర్ చేయగలను. కాని ఒకర్ని కష్టపెట్టడం నా అభిమతం కాదు. ఏమైన ఈ వ్యవహారాన్ని పొడిగించ దలుచుకోలేదు. అదే బ్యాంకులో ఇద్దరం పని చేస్తూ — నేను ప్రతిక్షణం ఓడిపోతూ మానసికంగా కృంగిపోతూ అక్కడ పని చేయదల్చుకోలేదు. అందుకే ఒక నెల సెలవుపెట్టి అలా దేశం తిరిగొస్తే — నన్ను ఎటూ వేరే బ్యాంకుకు పోస్ట్ చేస్తారు. ప్రేమకు దూరంగా వెళ్ళిపోవడ మొక్కటే. నా సమస్యకు పరిష్కారమని తలపోసి — బ్యాంకు కొచ్చాను. అనారోగ్యం దృష్ట్యా బ్యాంకుకు లాంగ్ లీవు పెడ్తున్నానని బ్యాంకులోని ముఖ్యులకు తెలియజేశాను. ఈ వార్త దావానలంలా ఆఫీసంతా పాకిపోయింది. మిత్రులు శ్రేయోభిలాషులు ఒకరి వెంట మరొకరొచ్చి వీలు చూసుకొని పరామర్శించి పోతున్నారు.

పన్నెండు గంటల ప్రాంతంలో వసుంధర, నా స్నేహశీలి, మార్గదర్శి, శ్రేయోభిలాషి, కూడా వచ్చింది. నా మాసిన గడ్డం, పీక్కుని పోయిన కళ్ళు, కళావిహీనమైన మొహం చూసి పాపం ఏడ్చినంత పని చేసింది. నా హృదయం దుఃఖంతో పొంగింది. అతి కష్టంమీద నిలువరించుకోగలిగాను. మళ్ళీ మేమిద్దరం ఒకే బ్యాంకులో పని చేస్తామనే గ్యారంటీ ఏమీ లేదు.

"ప్రసాద్ గారూ. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ. ఉత్సాహంగా పని చేస్తూ, చేయిస్తూ, బాధ్యతలే తప్ప బాధలు తెలియని మీరు మానసికంగా శారీరకంగా యిలా

## విడి కార్టూన్ పోటీలో మొదటి బహుమతి పొందిన ఎమ్.ఐ. కిషన్ స్వపరిచయం.



పుట్టింది కాకినాడలో. స్వస్థలం బందరు. చదివింది విశాఖ, బందరు, గుంటూరులలో. ప్రస్తుత నివాసం ఖమ్మంజిల్లా అశ్వారావుపేటలో. 1974లో ఓ ప్రముఖ వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో నా కథకు బహుమతి రావడంతో రచయితనైనాను. 300 కథలు ప్రచురితమైనాయి. రెండేళ్ల క్రితం కార్టూనిస్టుగా మారాను. నాలోని కార్టూనిస్ట్‌ను వెలికి తెచ్చింది ఆంధ్రభూమే! అభిమాన కార్టూనిస్టు మల్లిక్. ఏదో రాయడమో గీయడమో తప్ప వేరే హాబీలు లేవు.

—ఎమ్.ఐ. కిషన్, కార్టూనిస్ట్ రైటర్, అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా

తయారయ్యారంటే ఏదో బలమైన కారణముంటుందని నా ఊహ. మీ సోదరిలాంటి దాన్ని అసలు విషయం చెప్పి మమ్మల్ని ఊరడిస్తారని ఆశిస్తాను!'' అంది వసుంధర బరువెక్కిన హృదయంతో బాధగా.

''నిజమే! ఆమె నా ఆత్మీయురాలు — ఆమెకు అసలు విషయం చెప్పి స్థిమితపర్చడం నా నైతిక ధర్మం. అసలు ఈ ప్రేమ ఎందుకిలా ప్రవర్తిస్తూంది. అందరి హృదయాల్లో చోటు చేసుకోగలిగిన నేను, ప్రేమ దృష్టిలో ఎందుకు పడలేకపోయాను. ఈ ప్రశ్నలకు జవాబు తెలుసుకోవాలని నా మనసు తహతహలాడింది. అందుకే —

''నా పతనానికి పలాయనానికి కారణం మీ అసిస్టెంటు ప్రేమ!''అన్నాను ఆవేశంగా, ఆరాటంగా ఆర్ద్రమైన కంఠంతో.

''ఆ!'' షాక్ తిన్నట్టు ఫీలయి ''ఇంపాజిబుల్!'' అని గొణుక్కోవడం నాకు వినిపించింది.

నాటి నుండి నేటివరకు జరిగిన నా ''ప్రేమ'' కథనంతా చెప్పాను. వసుంధరలో పెద్ద మార్పేమీ లేదు— చాలా ముభావంగా వుంది.

''మీరు ఉన్నత కుటుంబంలోంచి వచ్చిన ఉన్నత విద్యావంతులు. ఆస్తి, అంతస్థు, అధికారం వీటన్నటిని మించి, ఆడపిల్లల్ని ఆకర్షించి ఆకట్టుకొనే అందం మీ సొంతం, మీ స్నేహం కోసం పొందుకోసం ఎంతోమంది కన్నెపిల్లలు మీ వెంటబడి వేధించి వుండవచ్చు! అంతమాత్రానా, అందరూ అలానే ఉంటారని మీరెందుకనుకోవాలి, ఏది ఏమైనా చాలా చిన్న విషయాన్ని మీరు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ప్రేమ చాలా బుద్ధిమంతురాలు. ఈ రోజే లంచ్ బ్రేక్‌లో ఆమె అభిప్రాయాన్ని తెలుసుకుంటాను!'' అని లేచి గబగబా వెళ్ళిపోయింది. ఆమె మొహంలో ప్రతిఫలించిన భావాల రంగులు ఫిరంగులై నన్ను హడలుగొట్టేశాయి. వసుంధర మీదున్న గౌరవాభిమానాలు ద్విగుణీకృతమయ్యాయి.

నా శరీరం రివాల్వింగ్ చేర్‌లో, మనసు వాచ్ మీదుంది. ఎప్పుడెప్పుడు, ఒకటిన్నర అవుతుందా అని ఆత్రుతగా ఎదురుచూడసాగాను. ఒంటిగంటా నలభై నిమిషాలకు, వసుంధర ప్రేమ కలిసి, టిఫిన్‌రూంలో కెళ్ళడం నా కంట పడింది. నా పరిస్థితి అయోమయంగా వుంది. అచేతనంగా వెళ్ళి కర్టన్ పక్కన నిలబడ్డాను. అలా నిలబడడం తప్పని తెలుసు — కానీ, నా బలహీనత బరితెగించింది.

''ప్రేమా, నీ శ్రేయోభిలాషిగా, నిన్నొక విషయం అడుగుదామనుకుంటున్నాను'' అంది వసుంధర తటపటాయిస్తూ.

''అడగండి, మీరు మా అక్కయ్య లాంటి వారు'' అంది తలెత్తి ప్రేమ.

''మన బాస్ ప్రసాద్‌గురించి నీ అభిప్రాయం?''

''ఏమని చెప్పను, నా బాధ మీ కె...లా''

''అంటే?''

''మృత్యు కౌగిలిలో నలుగుతున్న నాకు వేరే మగాళ్ళ ఊసెందుకు?''

''ప్రేమా ఏమిటా మాటలు?''

''అవునండీ, నాకూ అందరి ఆడవాళ్ళలాగా కోరికలున్నాయి. కానీ...'' కంఠం వణికింది.

''కానీ!''


''నాకు ల్యుకేమియా — నన్నీ బ్లడ్ క్యాన్సర్ ఏ క్షణంలో తీసుకుపోతుందో, ఆ దేవుడికే తెలియాలి''

''ప్రేమా'' అంది వసుంధర రుద్ధ కంఠంతో.

''నాకు బతకాలని వుంది, కనీసం పసుపు కుంకుమలతోనైనా చావాలని వుంది. కా...నీ.. నా మెళ్ళో తాళెవరు కడ్తారు? నన్నీ మృత్యువు నుండి ఎవరు కాపాడుతారు?''

''నేను'' అంటూ ఆవేశంగా లోపలికెళ్ళాను.

నా హృదయాన్ని ఎవరో ఇనుప హస్తాలతో పిండినట్టయింది.



ఇంజక్షన్

''అబ్బా. వద్దండీ ఇంజక్షన్ చేస్తే విపరీతంగా నొప్పెడుతుందండి. వద్దండీ'' భయంగా అన్నాడు ఆనందం డాక్టర్‌తో.

''మరేం ఫరవాలేదు. ముందు మీకు మత్తు ఇంజక్షన్ యిస్తాను. ఆ తరువాతే అసలు ఇంజక్షన్. ఓ.కే'' చెప్పాడు డాక్టర్

—బి. నారాయణరావు (రాయవరం)

నన్ను చూసి, ప్రేమ, వసుంధర నివ్వెరపోయి — నిరుత్తరులైపోయారు.

''అవును ప్రేమా, నువ్వు చావడానికి వీల్లేదు. నిన్ను ఎలాగైనా కాపాడుకొంటాను — అసలు, నువ్వు లేకుండా నేనసలు బతకలేను'' అని ఆవేదనగా అరిచాను. నా కళ్ళ నుండి నీళ్ళు టపటపా నేలరాలాయి. ప్రేమతో నా పెళ్ళి, అనతికాలంలో, అతి నిరాడంబరంగా జరిగిపోయింది. ప్రేమ జబ్బు విషయం, తనకు, వసుంధరకు, నాకు తప్ప మరెవ్వరికి తెలియదు.

మా శోభనానికి ముహూర్తం పెట్టారు. మా పెద్దల సంతృప్తి కోసం నేను కాదనలేకపోయాను. శోభనానికి, ఇది సరైన సమయం కాదని నాకు బాగా తెలుసు. ప్రేమ మెళ్ళో తాళి కట్టాను అంటే, అదికేవలం ఆమె ఆత్మసంతృప్తి కోసం, నా దృష్టంతా ప్రేమ ఆరోగ్యం మీద ఆమె చికిత్స మీదే వుంది.

''ఏమండీ, మీకొక శుభవార్త చెప్పనా?'' అంది ప్రేమ నా భుజాలమీద చేతులేసి.

తలెత్తి చూశాను. శోభనం రాత్రి పెళ్ళికూతురి లక్షణాలు లావణ్యాలన్నీ పుణికి పుచ్చుకొని వుంది. ఆమె అందానికి ఆకర్షణకి తట్టుకోలేక గిలగిల లాడిపోయాను.

''చెప్పు ప్రేమా'' అన్నాను లాలనగా.

''నాకు బ్లడ్ క్యాన్సర్ ఏమీ లేదండి. ఇది కేవలం మీకు పెట్టిన ప్రేమపరీక్ష మాత్రమే'' అంది ప్రేమ. ముసిముసిగా నవ్వుతూ, నా మీద వాలిపోతూ.

''ప్రేమా'' అంటూ సంతోషంగా అరిచి నా కౌగిలిలో బంధించాను.

*

లేదు!?

